## నెరవేరనున్న 35ఏళ్ల కల

### పాతకోటలో తీరనున్న విద్యుత్‌లో ఓల్టేజీ సమస్య



విద్యుత్ లైన్ మరమ్మతులు చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

**వనపర్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని 16వ వార్డు పాతకోట కాలనీలో గత 35 ఏళ్లుగా విద్యుత్‌లో వోల్టేజ్ సమస్యతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను కాంగ్రెస్ నాయకుడు ఆవుల రాజేష్ స్థానిక ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే మెఘారెడ్డి వెంటనే కాలనీలోని లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని విద్యుతు అధికారులను ఆదేశించారు. దీంతో విద్యుత్తు ఏఈ రాజేష్ గౌడ్ కాలనీని సందర్శించి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది బుధవారం నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, విద్యుత్ వైర్లకు మరమ్మతులు తదితర పనులను నిర్వహించారు. గత 35 ఏళ్లుగా లో వోల్టేజి సమస్యతో బాధపడుతున్న ఏ నాయకుడు, కౌన్సిలర్లు పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులు ఆవుల రాజేష్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, విద్యుత్తు ఏఈ రాజేష్ గౌడ్, లైన్‌మెన్ సీతారాములు, సిబ్బందికి, కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వినియోగంలోకి జిల్లా పోలీసు సాయుధ దళ నూతన భవనం

### సంతోషం వ్యక్తం చేస్తున్న సాయుధ దళ పోలీసు అధికారులు సిబ్బంది

### ఎస్పీని ఘనంగా సన్మానించిన సాయుధ పోలీసులు



జిల్లా ఎస్పీని సన్మానిస్తున్న సాయుధ పోలీసులు



నూతన సాయుధ దళ భవనం ముందు పోలీసు యంత్రాంగం

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగం లోకి వచ్చింది. కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతినెల రూ.88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌కు తెలిసింది. నూతన పోలీసు సాయుధ దళ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం తెలుసుకున్న జిల్లాఎస్పీ రావులగిరిధర్ ప్రత్యేకచొరవ తీసుకొని వనపర్తి జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభితో చర్చించారు. కలెక్టర్ నిధుల నుండి రూ.10లక్షలు, పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ రూ.2లక్షల50వేలతో సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనం యొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి డా. జితేందర్‌తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు సాయిధ దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది, ఎస్పీని శాలువాతో సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్



అమరచింత మండలంలో వరి ధాన్య కేంద్రాలను ప్రారంభిస్తున్న మండల తహసీల్దార్ రవికుమార్

**అమరచింత, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వేగం చేసుకోవాలని అమరచింత మండల తహశీల్దార్, రవికుమార్ రైతులను కోరారు. గురువారం అమరచింత మండలంలోని నందిమల్ల, పీర్లదిన్నె గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించే కుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రాలలో రైతులు విక్రయించాలని రైతులకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వం బోనాస్ ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, అరవిందు, మండల ఏపిఎం, కృష్ణవేణి, మహిళా సమైక్య అధ్యక్షురాలు, వెంకటమ్మ, మహిళా సమైక్య సీసీలు, తిరుపతమ్మ, బీసన్న, మండల ఏఈఓ లు హరిత రెడ్డి, మల్లేష్, వీరితోపాటు అమర్చిత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అరుణ్ కుమార్, నందిమల్ల వెంకట్ రెడ్డి, ఈర్లదిన్నె శ్రీనివాసులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాటం



అమరచింతలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో రాస్తారోకో

**అమరచింత,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో బస్టాండులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అమరచింత మండల కార్యదర్శి, కే రాజన్న మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు అనేకమార్లు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను పెంచి పేదలపై భారం మోపుతుందని వారు అన్నారు. ఇతర దేశాలలో పెట్రోల్ డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గిస్తున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం ధరలు పెంచుతుందని అలాగేనే కేంద్రంతో పోటీపడి రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను పెంచుతుందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇవ్వాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు సామేలు, కురుమన్న, ప్రేమ రత్నం, భక్తరాజు, విజయ్, జిలాని, భీమన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ అంగన్వాడి కేంద్రాలలో పోషక పక్వాడ్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి

**పెబ్బేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలోని రంగాపూర్ అంగన్వాడి కేంద్రాలలో గురువారం పోషన్ పక్వాడ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పెబ్బేర్ ప్రాజెక్టులో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ఉపయోగాలను వివరించారు. తల్లులకు ప్రీ స్కూల్ గురించి అవగాహన కల్పించి ఓ చిన్నారికి అన్న ప్రసన్న, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ బాలేశ్వరి, ఏసీ డిపిఓ, ఝాన్సీ లక్ష్మి, సూపర్వైజర్ వినోద, ఎం ఎల్ హెచ్ పి వినీలా, ఏఎన్ఎం శివకుమారి, అంగన్వాడి టీచర్లు నర్మదా, రాధా, లలిత, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా శ్రమ శక్తి అవార్డులు

**మహబూబ్‌నగర్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త;** 2025 మేడే ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల రంగంలో ప్రతిభ కనబరిచి నందుకు ఉత్తమ మేనేజ్ మెంట్ అవార్డులను, శ్రామిక వర్గాల అభ్యున్నతి కోసం వారి ప్రశంసనీయమైన సేవకు గుర్తింపుగా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులకు శ్రమ శక్తి అవార్డుల ను అంద చేయనున్నట్లు మహబూబ్ నగర్ ఉప కార్మిక కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిశ్రమల మేనేజ్ మెంట్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు మేడే అవార్డుల కోసం నామినేషన్లను ఉపకార్మిక కమిషనర్ కార్యాల యం, రూమ్ నెం.223, సెకండ్ ఫ్లోర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం (ఐడిఓసి), పాలకొండ (వి), మహబూబ్‌నగర్‌కు ఈ నెల 14 సాయంత్రం 5 గం.లలోగా పంపించాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు. నామినేషన్ ఫారాలు డిపార్ట్మెంట్ వెబ్ సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.లేబర్. తెలంగాణ జిఓవి.ఇన్ లో నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఉప కమీషనర్,కార్మిక శాఖ కార్యాలయం, కలెక్టరేట్, మహబూబ్‌నగర్ నుండి కూడా పొందవచ్చని ఆయన తెలిపారు.

## రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి మాట ఇచ్చిన అమలు కాలే

### బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య



అమరచింత వైద్యశాలలో సిబ్బందిని నియమించాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

**అమరచింత, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ వైద్యశాలను ప్రైమరీ హెల్త్ సెంటర్ గా చేస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు కాలేదని అమరచింత మండల బిజెపి అధ్యక్షురాలు, మంగ లావణ్య ఆంజనేయులు అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించి డిఎంఆర్ వైద్యశాల ముందు ధర్నా నిర్వహించి డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షురాలు, మంగ లావణ్య ఆంజనేయులు మాట్లాడుతూ, అమరచింత మండల కేంద్రంలో డిఎంఆర్ వైద్యశాల ఉన్న రాత్రివేళలో డాక్టర్లు లేక వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. మండలంలోని చంద్రఘడ్ గ్రామానికి చెందిన గర్భిణి మహిళా ప్రసవం కోసం రాత్రి వేళలో ఆసుపత్రికి వస్తే డాక్టర్లు లేక ప్రైవేటు హాస్పటల్ కి వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర మంత్రి, మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి ఆస్పత్రిలో సిబ్బందిని కేటాయించామని ఆర్డర్ కాపీలు చూపిన ఇప్పటివరకు ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. ఇప్పటికైనా వైద్యాధికారులు అమరచింతలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల లో రాత్రి వేళలో డాక్టర్ను నియమించాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకుంటే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆసుపత్రి ముందు ఆందోళనకు పూనుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, సుధీర్, బిజెపి జిల్లా కార్యదర్శి, మరాఠీ అశోక్ కుమార్, అనిల్, తిరుమల లడ్డు సత్తి, వంశి, చాకలి రవి తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి: ఎంపిడిఓ

**ఉప్పునుంతల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఉప్పునుంతల ఎంపిడిఓ మోహన్ లాల్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు. ఈనెల 14 చివరి తేదీ కావడంతో త్వరితగతిన దరఖాస్తులు పూర్తి చేసిన వారు వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యాలయంలో సమర్పించాలని, మీ సేవ ద్వారా ఆన్లైన్ చేసిన దరఖాస్తుదారులు అట్టి దరఖాస్తు కాపీలను ప్రజాపాలన కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీఓ మోహన్ లాల్ సూచించారు. అదేవిధంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు రాజీవ్ యువ వికాసం పథకంపై పంచాయతీ కార్యదర్శులు ఫాలో ఉండాలని ఎంపీడీఓ మోహన్ లాల్ సూచించారు.

## సత్త చాటిన అంబేద్కర్ నగర్ విఎల్‌సి విద్యార్థులు



గురుల ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు

**మక్తల్ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** నిన్న విడుదల అయినా గురుకుల 5వ తరగతి ఫలితాలలో అంబేద్కర్ నగర్ విఎల్‌సి విద్యార్థులు 6 మంది, శ్రీజ, వైష్ణవి, బలరాం, అభిషేక్, నవ్యశ్రీ, పూజ, వివిధ గురుకుల పాఠశాలలో ప్రవేశలు పొందారు. వీళ్లంతా కూడా ఎంపిపిఎస్, జిపి మక్తల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అని తెలిపారు. 2021 నుండి విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని విఎల్‌సి కమాండర్ రాము తెలిపారు. ఇక్కడ ఎలాంటి డబ్బు తీసుకోకుండా పిల్లలకు ప్రతి రోజు ట్యూషన్ చెప్పడం జరుగుతుంది అని ఇక్కడ పాఠాలు చెప్పే వారు శశికళ, జ్యోతి, మారుతీ, శివ, రవి, రోహిత్‌లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విఎల్‌సిలో విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారని ఇప్పటికే ఇక్కడి విద్యార్థులు ఇద్దరు సైనిక్ పాఠశాలలో కూడ ప్రవేశాలు పొందారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల సమయంలో పిల్లలకు గురుకుల బుక్ మెటీరియల్స్ అందించిన ఎన్ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలి



మర్రిపల్లిలో ఈజీ ఎస్ కూలీల సమస్యలపై ఆరా తీస్తున్న సంఘం నాయకులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో బిల్లులు సత్వరమే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీ రేట్లను పెంచాలని, ప్రతిరోజు ఉపాధి కూలీ 600 వందలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పనులు నడిచే ప్రాంతంలో ఎండ తీవ్రంగా ఉండడంతో టెంట్, మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు వెంటనే ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం ఈజీఎస్ కూలీలకు రేటు విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాలలో రూ. 26 పెంచి, తెలంగాణలో మాత్రం రూ.7 అందజేస్తున్నారని, దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. 200 రోజులు పని దినాలు కల్పించాలని, దినసరి వేతనం రూ. 600లు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఉపాధి కూలీలు సీనియర్ మేటు లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాగాణి ప్రశాంత్ వరలక్ష్మి, బాలమ్మ, వెంకటయ్య, లక్ష్మమ్మ, స్వరూప, మమత, ప్రభాకర్, శ్రీను, మాసయ్య, నారయ్య, కృష్ణవేణి, రూప, వినోద, శివ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్‌లో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న వైద్య సిబ్బంది

**ఉప్పునుంతల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున గురువారం వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మండలంలోని వెల్టూరు గ్రామంలో నడుస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తున్నారు. ఎండలు అధికంగా ఉండడంతో వడదెబ్బ లాంటికి గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఉప్పునుంతల వైద్యాధికారిణి డా. స్వప్న సూచనల మేరకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పనులు నడుస్తున్న ప్రాంతానికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేదలకు మంచి రోజులు

**మక్తల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని పేదలకు మంచి రోజులు వచ్చాయని, పేదల సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదని మాజీ జడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని కర్ని, చిన్నగోప్లాపూర్, ఉప్పర్ పల్లి గ్రామాల్లోని రేషన్ దుకాణాల వద్ద గురువారం లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మాత్రమే పేదలకు మేలు చేశాయని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేపర్లలో మాత్రమే కనిపించిందని, ప్రజలందరికి ఏమాత్రం చేరలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తప్ప ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, నాయకులు కట్ట సురేష్, కృష్ణయ్య గౌడ్, భీమేష్, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఏడు మంది మొదటి రౌండ్‌లో గురుకుల పాఠశాలలో సీట్లు సాధించడంతో గురువారం పాఠశాల హెచ్‌ఎం ఎం. శ్రీనివాసులు, వెంకటేశ్ లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 5 వ తరగతి గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2025 సంవత్సరానికి గాను పాఠశాలలో చదువుకుంటున్న ఆలూరి అక్షర, బొల్లె తన్వి, ఆలూరి పూజిత లకు బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మన్ననూర్‌లో సీట్లు రాగా, ఎదురి శెట్టి కీర్తనకు మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల వెల్టూరులో, భవ్య శ్రీ సాధారణ గురుకుల పాఠశాల బొరబండలో సీట్లు సాధించినట్లు హెచ్‌ఎం తెలిపారు. ఎదురి శెట్టి వరుణ్ తేజ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అచ్చంపేటలో, బొల్లం మహేందర్ గౌడ్, మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల కేశంపేటలో సీట్లు సాధించినట్లు హెచ్‌ఎం శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పాఠశాలలలో ఇంగ్లీష్ మీడియం నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలలకు శ్రద్ధగా పంపించే ఆలోచనలో ఉండాలని వారు సూచించారు. స్థానిక బాలుర పాఠశాల విద్యార్థులు సీట్లు సాధించడానికి ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించి వారిని ఓ స్థాయికి తీసుకురావడం అభినందనీయమని భవిష్యత్తులో మరింత మందిని గురుకులాల్లో సీట్లు సాధించే విధంగా ఉపాధ్యాయులు చేయాలని మండల విద్యాధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డిలు ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా గురుకులలో సీట్లు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, సంగితలు ఉన్నారు.

## పాఠశాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి: ఎంఈఓ

**లింగాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పాఠశాలలోని పలు రకాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని సూరపూర్, మాగ్దూంపూర్, కొత్తకుంటపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యార్థులపై దృష్టి సారించి పరీక్షల్లో మంచి మార్కులు వచ్చే విధంగా కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి మెనూ ప్రకారం అందించాలని కోరారు. పరీక్షలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, పర్వతాలు, ఉపాధ్యాయులు బాలంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**నవాబుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో ఎస్వీ ఎస్ మెడికల్ అండ్ దంత వైద్య ఆసు పత్రిచే విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గురువారం ఎస్‌విఎస్ డెంటల్ హాస్పిటల్ మహబూబ్‌నగర్ వారి చే ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సుస్మిత మాట్లాడుతూ దంతాలను ఎలా సంరక్షించుకోవాలో ప్రతిరోజు రెండు సార్లు దంతాలను శుభ్రం చేసుకోవాలని రెండు నిమిషాల చొప్పున శుభ్రం చేసుకోవా లని భోజనం చేసిన తర్వాత నోటిలోనే నీటితో పుక్కిలించాలని విద్యార్థులకు పలు సూచనలు జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ప్రిన్సిపల్ రూపవతి, డైరెక్టర్ భాను ప్రతాప్, ఎస్వీఎస్ డెంటల్ హాస్పిటల్ సిబ్బంది సునీత, నికిత, సంపురా మహమ్మద్, సంపుర ఇస్మాయిల్, ప్రకృతి పిఆర్ఓ శ్రీధర్‌రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులకు దంత వైద్యం చేస్తున్న దృశ్యం

## సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం



సన్న బియ్యం పంపిణీ ప్రారంభిస్తున్న నాయకులు

**బిజినపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పేదల కడుపు నింపేందుకే పకడ్బందీగా సన్న బియ్యం పంపిణీ అమలు చేస్తూ పేదల ప్రజల మనసు దోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు,డిసిసి ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు అన్నారు. నంది వడ్డేమాన్ గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ప్రజలంతా ఈ సన్నబియ్యాన్ని వినియోగించు కోవాలని సూచించారు.శ్రీమంతులు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని, వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసును దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీతో 80 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లింగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రాములు, చంద్రశేఖర్ రెడ్డి, రేముద్దుల రమేష్ ,మ్యాతరి సత్యం, మాజీ సర్పంచ్ గొల్ల కురుమయ్య, కదారి వెంకటయ్య, కరుణాకర్ రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి రేషన్ షాప్ డీలర్లు వేణుగోపాల్, శెట్టి రాజేష్, అబ్బ నరేందర్, పంబ చంద్రకళ చెన్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధరలను తగ్గించాలి..

**మక్తల్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** దేశంలోని సామాన్యుల నడ్డి విరిచేలా కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్, చమురు ధరలను పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోందని, తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద డిమాండ్ చేశారు. పెంచిన ధరలకు నిరసనగా మక్తల్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద పిఓడబ్ల్యు, పివైఎల్ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టి, తహశీల్దార్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశంలోని పేదలకు ఏమాత్రం మేలు జరగలేదన్నారు. దేశంలోని కార్పోరేట్ సంస్థలు, బడా బాబుల మెప్పు కోసమే ప్రధాని పనిచేస్తున్నారని ఆమె అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలతో పాటు చమురు, వంటగ్యాస్ ధరల పెంపుతో ప్రజలు జీవనాన్ని సాఫీగా కొనసాగించేందుకు భారంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి పెంచిన వంటగ్యాస్, చమురు ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహాదేవి, రాములమ్మ, నరసమ్మ, మల్లేష్, గోపాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కూలీలు వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి:ఎంపిడిఓ

**నవాబుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కూలీలు ఎండ వడదెబ్బపై ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమ్మాపూర్, కామారం ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మమేకమై వారితో వారి సమస్యలను తెలుసుకున్నారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉంటున్నందున పని ప్రదేశాల్లో తాగునీరు తప్పకుండా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్‌ను నీటిలో కలుపుకొని తాగాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పనులను పరిశీలించి మస్టర్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎపిఓ జ్యోతి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధికారులు కూలీలు ఉన్నారు.

## పంటలపై పందుల దాడి

◆ పందులను కట్టడి చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని కొల్లూరు రైతుల వినతి


పంటలను ధ్వంసం చేసిన పందులు

**నవాబ్‌పేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** పంటలపై పందులు దాడి చేయడంతో ఎకరాల్లో పంట నష్టపోతున్నామని పందులను కట్టడి చేయాలని కొల్లూరు రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో గల రైతుల వరి ఇతర పంటలను కాపాడుకునేందుకుఅన్నదాతల అగచాట్లు పంటలపై పందులు దాడి చేయడంతో ఎకరాల్లో దెబ్బతింటున్నాయి. పందుల దాడి నుంచి తమ పంట పొలాలను కాపాడుకోవడానికి రైతులు పలు పాట్లు పడుతు న్నారు. అయినప్పటికీ ఊర పందులు అర్ధరాత్రి గుంపులు గుంపులు గా వచ్చి పంటను ధ్వంసం చేసి పోతున్నాయి. ఈ పందులనుంచి పంటలను కాపాడాలని పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నారు. పందుల యజమానులపై చర్యలు తీసుకొని పంట పొలాలను రక్షించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చిరుతపులుల సంచారం

◆ భయాందోళనలో మండల ప్రజలు

**మద్దూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎక్కడో ఒక ప్రాంతంలో చిరుతపులులు మూగజీవులపై దాడులు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మూగజీవులు కాకుండా మనుషులపై దాడి చేసే వరకు చూస్తారేమో అని మండల ప్రజలు అంటున్నారు. అధికారులకు సమాచారం అందించిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని కొత్తపల్లి ,భీంపురం, చెన్నారెడ్డి పల్లి, దోరేపల్లి పలు తండాల్లో చిరుతపులులు సంచారిస్తున్నాయి. రాత్రిపూట వ్యవసాయ పొలాల దగ్గరికి వెళ్లాలంటే రైతులు భయపడుతున్నారు. జిల్లా ఫారెస్ట్ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు అంటున్నారు. మనుషుల ప్రాణాలు పోయేవరకు చూస్తారేమో అని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఫారెస్ట్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నారు. పలుసార్లు ఫారెస్ట్ బీట్ అధికారులకు ఫోన్ చేస్తే ఏమాత్రం ఫోన్‌లు స్పందించడం లేదు. ఇప్పటికైనా జిల్లా ఫారెస్ట్ అధికారులు స్పందించి మద్దూర్ ఉమ్మడి మండలంలో చిరుత పుల్లల గురించి గాలించాలని పలువురు కోరుతున్నారు.

## శాస్త్రోక్తంగా 25వ శనేశ్వర ఆలయ వార్షిక పూజలు

◆ నేడు శనైశ్చరస్వామికి శతకుంభ తైలాభిషేకం

**బిజినేపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** వడ్డేమాన్ శ్రీ నందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు గురువారం శాస్త్రోక్తంగా ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి ప్రత్యేక పూజలతో నిర్వహించారు. ఆలయంలో మొదటగా మహాగణపతి పూజ ప్రారంభించి పుణ్యాహవాచనం, రక్షాబంధనం,నవగ్రహ పూజలు,వేద బ్రాహ్మణ అర్చక బృందం చే శాస్త్రోక్తంగా నిర్వహించారు.శుక్రవారం శనేశ్వర స్వామి వారికి 1000 కుంభాలతో నువ్వుల నూనెతో ప్రత్యేకంగా శతకుంభభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక ద్రవ్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి. గోపాలరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్, పుల్లయ్య, ప్రభాకరచారి,అర్చకులు గవ్వమఠంశాంతి కుమార్, ఉమ్మయ్య, మల్లికార్జున్, గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దాహార్తిని తీర్చడానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తహసిల్దార్ కార్తీక్‌కుమార్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు దప్పిక తీర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, నీరు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులునక్కర కంటి శ్రీనివాసులు, ఎంపీఓ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు గిరి గౌడ్, ఎర్ర శ్రీను ముదిరాజ్, తక్కల్లపల్లి శేఖర్, నారాయణ, శ్రీనివాస్ యాదవ్, పుల్లయ్య, ఈదులపల్లి శ్రీను, పిల్లిదేవేందర్, మల్లేష్ అంజయ్య, లాలునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల్ పరిధిలోని తాటిపాముల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్ చేతుల మీదుగా సుజాతకు 20,000, బండలయ్యకు 13000, సీఎంఆర్ఎఫ్ చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. రాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్,డీజిలు, గ్యాస్ ధరలను తగ్గించాలి

**బిజినపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ బండగ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం బిజినపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జి.అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 2014లో బండగ్యాస్ సిలిండర్ ధర405 ఉంటే ఈరోజు రూ.930లకు పెంచుకుంటూ పోయాడని పేదలకు భారంగా మారిందని వెంటనే గ్యాస్ ధరలు తగ్గించాలని కోరారు. రాబోయే కాలంలో సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు చెంద్రశేఖర్, మల్లేష్, శివ మల్లేష్, తదితరులు ఉన్నారు.

## పెదిరి పహాడ్‌లో సన్న బియ్యం పంపిణీ

**మద్దూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరిపాడు గ్రామంలో గురువారం సింగిల్ విండో అధ్యక్షుడు నర్సింలు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ఉమ్మడి మద్దూరు మండలంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదల కోసం ఇలాంటి మంచి కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గర్భిణీలు మంచి పోషక ఆహారం తీసుకోవాలి

**గండీడ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** గర్భిణీ స్త్రీలు ప్రతిరోజు మంచి పోషక ఆహారం తీసుకోవాలని గండీడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లమ్మ సూచించారు, గురువారం గండీడ్ మండల పరిధిలోని జంగంరెడ్డి పల్లి గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు గర్భం దాల్చినప్పటి నుండి తమ బిడ్డ రెండు సంవత్సరాల వరకు ఆకుకూరలు, పప్పులు, గుడ్లు, పాలు, పండ్లు లాంటి పోషక ఆహారం తీసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ పద్మావతి, ఉపాధ్యాయులు, రాములమ్మ,చందన, మంజుల,సుకన్య, అరుణ, రాధిక పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తులు

**పెబ్బేరు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలో మండలంలో రాజీవ్ యువ వికాసం క్రింద మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో దరఖాస్తులు 1269 మంది గురువారం నాటికి దరఖాస్తు చేశారు. ఇందులో అన్ని కార్పొరేషన్లు కలిపి ఉన్నాయి. దరఖాస్తు చేసిన వారందరూ మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వగలరు. చాలామంది దరఖాస్తు చేసుకుని ఉన్నవారు మండల పరిషత్ కార్యాలయంలో ఇంకను ఇవ్వవలసి ఉన్నది కావున ఆన్లైన్లో చేసిన వారందరూ ఫిసికల్ దరఖాస్తు ఫారం ను మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వగలరు. ఆఖరి తేదీ 14-4-2025 సోమవారం నాటికి దరఖాస్తులు చివరి తేదీ నిర్ణయించబడింది కావున ఇంక దరఖాస్తుదారులు ఎవరైనా ఉన్నాచో 14 తేదీ లోపల దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఇప్పటివరకు బిసి కార్పొరేషన్ కింద 887 దరఖాస్తులు, ఈ బీసీ కార్పొరేషన్ కింద 31 మంది దరఖాస్తులు ఎస్సీ కార్పొరేషన్ కింద 287 మంది ఎస్టీ కార్పొరేషన్ కింద 74 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసి ఉన్నారు. ఆన్లైన్లో చేసిన వారందరూ ఇదివరకే మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించిన వారు అవసరం లేదు ఇంకనూ ఎవరైనా ఆన్లైన్ చేసి ఉన్న దరఖాస్తులు ఇవ్వనివారు మండల పరిషత్ కార్యాలయములో ఇవ్వగలరని క ఎంపీడీఓ రవీంద్ర, ఎంపీఓ రోజా తెలియజేశారు.

# సన్న బియ్యం పంపిణీపై జిల్లా కలెక్టర్ ఆరా

◆ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వ రిజిస్టర్ నిర్వహించాలి

◆ ట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


రేషన్ దుకాణాన్ని ఆకస్మిక సందర్శన చేస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, ఏప్రిల్10 ప్రభాతవార్త:** రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారునగర్‌లో ఉన్న19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపైడీలర్‌తో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యంఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. నల్లచెరువు ట్యాంక్బండ్ సందర్శ ననల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ దగ్గర సీసీ కెమెరాలు అమర్చాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఓపెన్ జిమ్ మీదుగా వెళ్ళిన విద్యుత్తు లైనుపక్కకు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా చుట్టూ ఫెన్సింగ్ తో పాటు, విద్యుత్ స్తంభాలకు లైట్లు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎస్సీ, బిసి బాలికల వసతి గృహాల సందర్శ నజిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ సందర్శించారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రి మెట్రిక్ హాస్టల్‌ను కూడాసందర్శించి భవనంలోవిద్యార్థుల వసతి సామర్థం పై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ డిఈకి సూచించారు. అనంతరం కేటీఆర్ నగర్‌లో ఉన్న ఎస్సీ బాలురవసతి గృహాన్ని సందర్శించి మరమ్మతులు చేయడానికి అవకాశం ఉందా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, బసవన్న గడ్డలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు వసతి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# త్వరలో మహబూబ్‌నగర్‌లో కేసీఆర్ సభ

◆ వరంగల్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలుదాం.. ◆ మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి


వరంగల్ రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ 25 సంవత్సరాల ఏర్పాటు వేడుక రజతోత్సవ సభకు వేలాదిగా తరలుదామని బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. జడ్చర్ల పట్టణంలోని తన నివాసంలో ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ,రజతోత్సవ బహిరంగసభ వాల్ పోస్టర్‌ను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం చలో వరంగల్ వాల్ రైటింగ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు జడ్చర్ల నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 25వ వసంతంలోకి పార్టీ అడుగు పెడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు 14 సంవత్సరాలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ ముఖ్యమంత్రిగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళారని చెప్పారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం అయినప్పటికీ భారతదేశంలో మిగతా రాష్ట్రాలను అధిగమించి నెంబర్ వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళపండుగ వాతావరణంలో రజతోత్సవాన్ని నిర్వహించుకుందామని చెప్పారు. వరంగల్‌కి రాష్ట్ర నలుమూలల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివస్తారన్నారు. జడ్చర్ల నుండి మూడువేల మందిసభకు వెళ్తామని, దానికిసంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్‌లో కెసిఆర్ సభ భవిష్యత్‌లో ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు దేవా, శశికిరణ్, బుక్కమహేష్, నాయకులు మన్నే గోవర్ధన్ రెడ్డి, వల్లూరు వీరేష్, శంకర్ నాయక్, బికేఆర్, ఇమ్ము , కరాటే శ్రీను, నవీన్ చంద్ర, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

◆ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**పానుగల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కొల్లాపూర్ నియోజక మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం పార్టీని స్థాపించి రెండుసార్లు అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చిన ఈ విజయోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. ఈ రజతోత్సవ సభకు హాజరై ప్రస్తుత ప్రభుత్వ పనితీరుకు వ్యతిరేకతను చాటి చెప్పేలా స్వచ్ఛందంగా పాల్గొనాలని సూచించారు. మండల ముఖ్య నాయకులతో కలిసి సభా సన్నాహక కార్యక్రమాలకు జన సమీకరణ పై సమీక్షించారు. అంతకుముందు పానగల్ మండల కేంద్రంలో నాయకులు,కార్యర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ మామిడిపల్లి శ్రీధర్ రెడ్డి, శేఖర్ నాయక్,జ్యోతినందన్‌రెడ్డి, తెల్లరాళ్లపల్లిశేఖర్,అడ్వకేట్ రవికుమార్,వీరసాగర్, పరమేశ్వర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో వైద్య విద్యకు ప్రాధాన్యం

◆ మెడికల్ కాలేజీల ఏర్పాటుతో పేద విద్యార్థులకు వరం

◆ ఎంబిబిఎస్ సీటు పొందిన నందినిని అభినందించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి


నందినిని శాలువాతో సన్మానిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త;** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుచూపుతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోఐదు మెడికల్ కాలేజ్‌లుఏర్పాటు చేయడంతో పేదింటి బిడ్డలు వైద్య విద్య చదివే అవకాశం కలిగిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలం లక్ష్మణ్ నాయక్ తండాకు చెందిన రాజు నాయక్ కూతురు నందిని నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబిఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈ మేరకు గురువారం మాజీమంత్రి డా.సి.లక్ష్మారెడ్డి నందినిని శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేసారు. వైద్య విద్య పూర్తి చేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. కెసిఆర్ దూరదృష్టితోనే నేడు పేద విద్యార్థులుసైతం వైద్యవిద్యను పొందగలుగుతున్నారని వెల్లడించారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య, నాయకులు శంకర్ నాయక్, ఇమ్ము తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**అలంపూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవల్లి మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన రేవతికి అలాగే బట్లదిన్నె గ్రామానికి చెందిన వాసు గౌడ్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు అందజేశారు. ఈ మేరకు గురువారం కర్నూల్ లోని ఎమ్మెల్సీ నివాసంలో బాధితులకు చెక్కులు అందజేసి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల పీజీ సెంటర్‌లో సంపూర్ణ బంద్


గద్వాల పీజీ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

**గద్వాల, ఏప్రిల్10 ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ సహాయ ఆచార్యుల సమస్యల పరిష్కారం కోసం ఉన్నత విద్యాశాఖ అధికారులుకు వినతి పత్రం ఇచ్చినట్లు సిబ్బంది తెలిపారు. సమస్యల పరిష్కారం నివృత్తికై తలపెట్టిన కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులనందరిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధ్యాపకులను కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లటం ఎంత వరకు సమంజసం ప్రశ్నించారు. ఇది మానవీయ చర్య కాదని ఖండించారు. రాష్ట్రం లోని 12 విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ కు పిలుపునిచ్చారని, అందులో భాగంగా గురువారం సంపూర్ణ బందు పాటించినట్లు జేసీ నాయకులు తెలిపారు. పీజీ సెంటర్‌గద్వాలలో కూడా బంద్ సంపూర్ణంగా కొనసాగిందన్నారు. దీనికి మద్దతుగా పార్ట్ టైం అధ్యాపకులు ,నాన్ టీచింగ్ సిబ్బంది, అధ్యాపకులు కాంట్రాక్టు అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ బంద్ చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఓ నెంబర్ 21 వల్ల కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు ఆగమ్యగోచరముగా ఉండటంవల్ల జీవోను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుము మేరకు పీజీ సెంటర్ గద్వాల యందు బంద్ పాటించామన్నారు. గతంలో జూనియర్ కాలేజీ లెక్చరర్స్ ను, డిగ్రీ కాలేజీ లెక్చరర్స్‌ను,పాలిటెక్నిక్ కాలేజీలలో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్‌లను క్రమబద్ధీకరించినట్లే యూనివర్సిటీ కంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి రెగ్యులరైజేషన్ ఆలస్యము అయితే బేసిక్+హెచ్ ఆర్ ఏ+డి ఎ+ 3 యాన్ వల్ ఇంక్రిమెంట్ తో కూడిన జాబ్ సెక్యూరిటీ ఇవ్వాలనీ పార్ట్ టైం అధ్యాపకులకి ఉద్యోగ భద్రత కల్పించాలని, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యూనివర్సిటీ పీజీ సెంటర్ గద్వాల (పాలమూరు యూనివర్సిటీ), నందు అధ్యాపకులు తరగతులు బహిష్కరించి, నిరసన తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ మహేందర్, డాక్టర్ గోపినాథ్ రాథోడ్, వంగూరి గణేష్, పార్ట్ టైం లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు మద్దతు ప్రకటించి ప్రశాంతంగా బందును పాటించారు.

## సన్నబియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా లేదు

మొదటి పేజీ తరువాయి భాగం..

చేస్తున్నారన్నారు. భూత్పూర్ మండలంలోని పెద్దతండా, పోతుల మడుగు, రావులపల్లిలలోని రేషన్‌షాపులలో ఎమ్మెల్యే జీఎంఆర్ సన్న బియ్యం పంపిణీ చేశారు. ఇదే విధంగా తాటిపర్తి, కప్పెట,పోతులమడుగు,రావులపల్లిలలో ఏర్పాటు చేసిన వరికొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. కొత్త మొల్గరలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన జైబాపు,జైభీం,జై సంవిధాన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకుపాటి భూపతిరెడ్డి,మండల కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఆగిరి రవి,మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియానాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి మొల్గర నర్సింహులు,వడ్డెర సంఘం అధ్యక్షుడు వడ్డె శ్రీనివాసులు,కప్పెట కాంగ్రెస్ గ్రామ కమిటీఅధ్యక్షుడు తూము శ్రీనివాస్‌రెడ్డితో పాటు నాయకులు దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,మొల్గర వెంకటేష్, వెంకటేష్ రాంరెడ్డి,కప్పెట సంజీవరెడ్డి,తిరుపతిరెడ్డి,కిట్టురెడ్డి,మాసగౌడ్,మణ్యం,కరుణాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక

మొదటి పేజీ తరువాయి భాగం..

రెండు పడక గదుల లబ్దిదారులకు కేటాయింపు,రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు లబ్దిదారులకు కావలసిన ఉచిత ఇసుక సరఫరా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించి తహశీల్దార్‌కు ఇసుకసరఫరా కేటాయింపు కు పంపించాలని అన్నారు. జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఉచిత ఇసుక సరఫరా ప్రధానంగా సిసి కుంట మండలం నెల్లికొండి,చిన్న వడ్డేమాన్, అప్పంపల్లి, గూడూరు, మూసా పేట మండలం పోల్కం పల్లి, అడ్డాకుల మండలం కన్మనూరు,ఫోన్ కల్,రాచర్ల రీచ్‌ల నుండి ఉచిత ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆమెఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు రెవెన్యూ,పోలీస్ అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా ఫిల్టర్ ఇసుక తయారీ అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. డబుల్ బెడ్ రూం లు ఇంకా కేటాయించనివాటికి లబ్ధిదారుల ఎంపికపూర్తి చేయాలని తహశీల్దార్లకు సూచించారు. సి.ఎం.ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు,గనుల శాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్,గద్వాల గనుల శాఖసహాయ సంచాలకులుబి.వెంకట రమణ, ఆర్‌డిఓ నవీన్,గృహ నిర్మాణ శాఖ పిడి వైద్యం భాస్కర్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ పాల్గొన్నారు.

## కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

**అలంపూర్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** వేసవికాలం దృష్ట్యా జాతీయ ఉపాధి హామీ పనులను వచ్చే కూలీలకు పని ప్రదేశాలలో నీడ , త్రాగేందుకు మంచినీటి వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని ఏపీఓ విజయ శంకర్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని గోకులపాడు చెన్నిపాడు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు ఆయన వివరిస్తూ ఈ సంవత్సరం ప్రభుత్వం నిర్ణయించిన రోజువారి గరిష్ట కూలీ రూ.307 పెరిగిన విషయాన్ని కూలీలకు తెలిపారు. కాబట్టి ఉపాధి హామీ పథకానికి వచ్చే కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ మాసం నుంచి ప్రతి కూలీ కనీసం 300 రూపాయలు తక్కువ కాకుండా నిర్ణయించిన కొలతలకు అనుగుణంగా పనిచేస్తూ కూలీలు పొందవలసిందిగా అయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు సుగుణం రాధిక, సంధ్య పాల్గొన్నారు.

## బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**పానుగల్, ఏప్రిల్10 ప్రభాతవార్త:** బాలింతలు, గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం విధిగా తీసుకోవాలనీ తద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్ షాహిద్ బేగం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి 1,5 కేంద్రాలలో పోషణ పక్వాడ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు మంచి ఆరోగ్యకరమైన పౌష్టికాహారం తీసుకోవాలనిఆహారం తీసుకునే ముందు చేతులుసబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పిల్లలకు తినిపించే ముందు కూడా శుభ్రంగా కడుక్కొని తినిపించాలని సూచించారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకి పౌష్టికాహారం అందించాలని బాలింత యొక్క ఇంటికి వెళ్లి బిడ్డకు పాలిచ్చే పద్ధతి, శుభ్రత గురించి వివరించడం జరిగిందన్నారు. హెల్త్ సూపర్వైజర్ శాంతమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటుఅదనపు ఆహారం అందించాలని బిడ్డకు పొందే అన్ని టీకాలు క్రమం తప్పకుండా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడీ కార్యకర్తలు మాధవి,ఇందిరమ్మ,ఏఎన్ఎం నరసమ్మ,రాజేశ్వరి,ఆశా కార్యకర్తలు కవిత,సరస్వతి ,కోఆర్డినేటర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బావోజి జాతరలో పటిష్టమైన భారీ బందోబస్తు

**మద్దూర్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నేటి నుంచి శ్రీగురులోకమసంద్ ప్రభువుజాతరకు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని భక్తులను ఆయన కోరారు.

## ప్రారంభమైన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

ఘనంగా స్వామివారి శోభాయాత్ర

**కోయిలకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండకు మూడు కిలోమీటర్ల దూరంలో గల ఆచార్యపూర్ గ్రామానికి సమీపంలో వెలసిన వీరన్న కొండపై అతిపెద్ద ఎత్తయిన ఏకశిలా శిఖరంపై స్వయంభుగా వెలసిన స్వయంభుగా వెలసిన శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి అత్యంత వైభవపేతంగా ప్రారంభమయ్యాయి. అలంకారప్రాయంగా తీర్చిదిద్దిన రథయాత్రలో శ్రీ వీరభద్ర స్వామి కోయిలకొండ గ్రామం నుంచి శోభాయాత్రగా గ్రామస్తుల భజనలు, కోలాటాలు, పాటలు, నృత్యాలు చేస్తూ స్వామివారి శోభాయాత్ర కన్నుల పండుగలా కొనసాగింది. స్వామివారి శోభాయాత్రను ఆలయ వ్యవస్థాపకులు టి.విజయ్ కుమార్ శర్మ, అర్చకులు టి రాజేశ్వర్ శర్మ, టి.రాము శర్మ, దిలీప్ శర్మ, భరత్ శర్మ, ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న మరికల్ శివకుమార్ ప్రారంభించారు. ఈ శోభాయాత్ర స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతం నుంచి వీరన్న స్వామి దేవాలయంవరకు చేరుకుంది. స్వామివారికి అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శోభాయాత్రను ముగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బి కృష్ణ, గ్రామ పెద్దలు వేముల జగన్ గౌడ్, ఏం రామస్వామి, జి.మనోజ్ కుమార్, బండి నాగరాజు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా శ్రీవీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

◆బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



స్వామివారి సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**కోయిలకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండకు అతి సమీపంలో వీరన్న కొండపై వెలసిన శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమై స్వామివారి శోభాయాత్ర మండల కేంద్రమైన కోయిలకొండలో కొనసాగుతుండగా నారాయణపేట మాజీఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి స్వామి వారి శోభాయాత్రలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు టి.రాము తదితరులు ఎమ్మెల్యేకు సాధార స్వాగతం పలుకుతూ మెమొంటోను అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు, జమాల్ పూర్ మాజీ సర్పంచ్ భీమన్న నూతన గృహప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే హాజరయ్యారు. నూతన గృహప్రవేశానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి ఇంటి యజమానులు శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి కృష్ణ, మాజీ జడ్పిటిసి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఈదమ్మబండతండాకు చెందిన వడ్యవత్ మహిపాల్ ఇటీవల మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసాకల్పించారు. పరామర్శించినవారిలో మాజీ సర్పంచ్ లాలూ నాయక్, రాజునాయక్, మహిపాల్‌తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## హామీల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

◆సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి సభ్యులు ఎండి జబ్బార్

**పానుగల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు పరచడం, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పార్టీ కార్యకర్తలు దృష్టి పెట్టాలని అన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జి వెంకటయ్య, భాస్కర్, జములయ్య, సూర్యవంశం రాము తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిమ్ముల తిరుపతిరెడ్డి కుమారుడు అల్వాల్‌రెడ్డి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆస్పత్రిలో మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మృతుడి కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యన్నం భూపతి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి రషీద్‌తో పాటు తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసేవే లక్ష్యం

-వరంగల్ సభకు భారీ సంఖ్యలో తరలిరండి : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



**భూత్పూర్, ఏప్రిల్10, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్నా..ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాసేవే పరమా వధిగా తమ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆశయమని, ఆయన ఆశయాలకనుగుణంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే స్వగ్రామం భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో నిర్వహించిన దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులతో వరంగల్ సభ సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల్ని ఏకరవు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని నాయకులకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి ఈ నెల 27నాటికి పాతికేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న పార్టీ ఆవిర్భావ సభ, రజతోత్సవ(సిల్వర్ జుబ్లీ)వేడుకలకు పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు దశా నిర్దేశం చేయనున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం తథ్యమని పేర్కొన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల అభిమానం తగ్గలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగారని పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆల వరంగల్ ఆవిర్భావసభ, సిల్వర్ జుబ్లీ వేడుకల గోడపత్రికను మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇతర ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, కొత్తకోట మాజీ ఎంపిపి గుంత మౌనిక, వనపర్తి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, అడ్డాకుల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డితో పాటు నాయకులు మనెమోని సత్యనారాయణ, సత్తూర్ నారాయణగౌడ్, టీఎం గౌడ్, మేకల సత్యనారాయణ, తూము శ్రీనివాస్‌రెడ్డి, మూష సాయులు, చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరిక

బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన పోల్కంపల్లి గ్రామస్తులు



**మూసాపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండలంలోని పోల్కంపల్లి తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు గత ప్రభుత్వం చేయలేని పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న మాట ప్రకారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నందున ఆకర్షితులమై నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నివాసంలో గురువారం పోల్కంపల్లి మాజీ సర్పంచ్ నస్కల యాదయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకర తిరుపతయ్య, రామచంద్ర గౌడ్, బయ్యా ఆంజనేయులు, తల్లగడ్డ నగేష్, బోలా వెంకట రమణ, భయ్యా లింగం, బయ్య శ్రీకాంత్, సీనియర్ జానంపేట గ్రామ అధ్యక్షులు బోడి వెంకటేష్, రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ కృష్ణయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమం

**గద్వాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపి డికె. అరుణ సూచన మేరకు గురువారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం గద్వాలలోని 19వ వార్డులో ప్రారంభించారు. శక్తి కేంద్ర ఇంచార్జి శ్యామ్ రావ్ ఆధ్వర్యంలో గద్వాల పట్టణం 19వ వార్డ్ బూత్ నంబర్లు 253,252 లో జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొన్నలన్నారు. రాధాకృష్ణ వార్డులో బూతు కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి, వార్డులలో జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి బీజేపీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం హోసింగ్ బోర్డ్ అయ్యప్ప గుడి పరిసరాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. వార్డులోని విశ్వకర్మ, ముద్ర లోన్లు ,ఉజ్వల లబ్దిదారులనను కలవడం జరిగింది. సీనియర్ బీజేపీ కార్యకర్తలను కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు కె.రాఘవేందర్ రావ్, సోమిశెట్టి రవి, వెంకట్ రామ్ రెడ్డి, చిన్నయ్య నాయుడు సార్, శ్రీధర్, గోశాయి వేణు, మహేష్ కుమార్, రంజిత్ కుమార్, సురేష్, జగదీష్, రాఘవేంద్ర, ప్రవీణ్, ప్రభాకర్, చందు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

- జిల్లాలో 'రబీ' వరి ధాన్యం కొనుగోలుకు 234 కేంద్రాల ఏర్పాటు
- సన్నబియ్యానికి దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో రబీ 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సులో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ అమరేందర్, ఆయా శాఖల అధికారుల, రైస్ మిల్లర్లతో, కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25రబీ సీజన్ వరిధాన్యం కొనుగోలుకు పకడ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లా నుండి ఈ సీజన్లో (2,87,297) రెండు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల తొంభై ఏడు మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు వేశారని తెలిపారు. జిల్లాలో 234(ఐకెపి సెంటర్లు 70, మెప్మా సెంటర్లు 4, పీఏసీఎస్ సెంటర్లు 160)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.2320/, సాధారణ వరి రకంకు రూ.2300/-, సన్న రకం ధాన్యాన్నికి అదనంగా రూ.500లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 15, లోగా 234 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, కోనుగొలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన నాటి నుండి మిల్లులకు తరలించే వరకు పకడ్బందిగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సన్నబియ్యానికి, దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌళిక వసతులు కల్పించాలని త్రాగునీరు, షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో ఎంట్రి ఏ రోజు కారోజు పూర్తి చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏదైన సంఘటనలు సంభవించినట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి వెంటనే తీసుకొని వెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలుకేంద్రాల నుండి దాన్యంతరలింపునకు, లారీల కొరత ఏర్పడకుండా చూడాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లినర్లు, తేమశాతం కొలుచు మిషన్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ప్రతిదాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్‌ఆదేశించారు. గన్ని బ్యాగులకొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తూకాలలో ఎలాంటి అవకతవకలు జరగ కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగిన బాధ్యులపైకఠినచర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

## ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి పోషణ పక్షంను విజయవంతం చేయాలి

■ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




పోషణపక్షం పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్

**నారాయణపేట టౌన్, ఏప్రిల్10 ప్రభాతవార్త:** పోషకాహార ప్రాముఖ్యతపై ఈ నెల 22 వరకు నిర్వహించనున్న పోషణా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా పోషణా పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం 2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో అంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ ల పరిధిలో జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతిపాదిత నేపథ్యాల (మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్‌ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లలలో ఉభకాయాన్ని తగ్గించడానికిఆరోగ్యకరమైన జీవనశైలి)పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నారాయణపేట, మక్తల్, మద్దూరు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న 704 అంగన్ వాడీ కేంద్రాలలో 6సంవత్సరాల లోపు చిన్నారులతో పాటు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపంతో భాధపడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయ, సిడిపిఓలు వెంకటమ్మ, సరోజిని, వెంకటేశ్వరమ్మ, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.




## భూత్పూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ కన్ను

■ చైర్మన్‌కు నవీన్‌గౌడ్, వైస్ చైర్మన్‌కు మశ్చేందర్?

■ బెర్త్‌ల ఖరారుకు జోరుగా లాబీయింగ్.. మంతనాలు

**భూత్పూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** త్వరలో జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం కాంగ్రెస్ ఆశావహులు పావులు కదుపుతున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భూత్పూర్‌లో వన్‌మెన్ ఆర్మీగా పార్టీ కోసం పనిచేసిన ప్రస్తుత కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ అభ్యర్థిత్వం ఇంచుమించు ఖరారైనట్లు తెలిసింది. ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు అధిష్టానం లిక్కి నవీన్‌గౌడ్ అభ్యర్థిత్వాన్నిబలపరస్తున్నట్లు కూడావిశ్వసనీయ సమాచారం. నవీన్‌గౌడ్ కాంగ్రెస్‌కు కష్టకాలంలో వెన్నుదన్నుగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారు. భూత్పూర్ పట్టణంలో ఎమ్మెల్యే జీఎంఆర్‌కు కుడిభుజంగా పనిచేస్తూ వస్తున్నారు. భూత్పూర్ పట్టణంలో ఎమ్మెల్యేకు నవీన్ అంటేనే భూత్పూర్..భూత్పూర్ అంటేనే నవీన్ అన్నట్టుగా తన మాట పలుకునుంచుకున్నారు. నవీన్‌కు తెలియందేఎమ్మెల్యే జీఎంఆర్‌ఏ పనిచేయడని పలువురు భావిస్తున్నారు. ఇలాగే ఎమ్మెల్యే జీఎంఆర్ మాటే నవీన్‌కు వేద వాక్యం..ఆయన ఆజ్ఞే నవీన్‌కు శిరోధార్యమని చెబుతుంటారు. ఐదేళ్ల క్రితం భూత్పూర్‌మున్సిపాలిటీగా ఏర్పడినప్పుడు బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ చైర్మన్‌గా పనిచేశారు. మున్సిపాలిటీల పదవీకాలం మూణ్ణెళ్ల క్రితంముగియడంతో ఎన్నికలుఅనివార్యమయ్యాయి. దీంతో మున్సిపాలిటీలో కీలకమైన చైర్మన్, వైస్ చైర్మప్ పదవుల కోసం కాంగ్రెస్‌లో పోటీ లేకుండా అభ్యర్థుల్ని ఏకగ్రీవంగా ప్రకటించేందుకు ఎమ్మెల్యే జీఎంఆర్ యత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ పేరు ఇంచుమించు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. చైర్మన్ పదవీభూత్పూర్‌కు కేటాయిస్తే వైస్ చైర్మన్ పదవీ అమిస్తాపూర్‌కు దక్కాలని అధిష్టానం యోచిస్తున్నట్లు తెలిసింది. అమిస్తాపూర్ నుంచి కాంగ్రెస్ నుంచి ప్రధానంగా పార్టీకి డైనమిక్‌గా పనిచేస్తున్న కెంద్యాల మశ్చేందర్ పేరు ప్రధానంగా వినవస్తోంది. మశ్చేందర్ అమిస్తాపూర్ నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధిస్తే తప్పనిసరిగా వైస్ చైర్మన్‌గా కాంగ్రెస్ యువ నాయకుడు కెంద్యాల మశ్చేందర్ పేరు ఖరారు చేయనున్నారని విశ్వసనీయ సమాచారం. భూత్పూర్‌మున్సిపాలిటీలోని పదివార్డులలో ఒకటి, రెండు మినహాయిస్తే మిగిలిన వార్డులలోకాంగ్రెస్ హవాకొనసాగుతోందని తెలుస్తోంది. భూత్పూర్ నుంచి నాలుగు, అమిస్తాపూర్ నుంచి మూడు వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. అనుకున్న మాజిక్ ఫిగర్ దాటితే భూత్పూర్ మున్సిపాలిటీలోకాంగ్రెస్‌కు నల్లేరు మీద నడకే అవుతుందని పలువురు రాజకీయ పరిశీలకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కోయిలకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిలకొండలో గల శ్రీరామకొండ దిగువ భాగంలోని రైతు వేదిక దగ్గర గురువారం వరి కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతు చెంతకే వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజా గణేష్, ఎంపీడీవో కాళ్ళప్ప, మండల వ్యవసాయ శాఖ అధికారి యామారెడ్డి ఐకెపి, ఎపిఎం మల్లేష్, ఐకెపి సీసీలు నరేష్, కేశవులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వేముల విక్రం తేజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, వేముల జగన్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎం రామస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నేతలు

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వెల్దండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి, బైరాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇన్‌చార్జి ఏఈ జానకి రామ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్ స్టేషన్ లోని మరమ్మత్తులు చేస్తున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నుంచి వచ్చే 33కెవిఏ విద్యుత్ లైన్‌కు కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారుల సహకరించాలని కోరారు.

## చలివేంద్రం ప్రారంభం

**పెబ్బేరు, ఏప్రిల్10 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం కంచిరావు పల్లి గ్రామంలో ఆదర్శ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల బాటసారిలా దాహం తీర్చేందుకు గురువారం రోజు వాకర్స్ క్లబ్ నాయకులు ఒక మంచి పని చేయాలని ఉద్దేశంతో చలివేంద్రంను ప్రారంభించడం జరిగింది. చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎస్సై యుగంధర్ రెడ్డి, ఏపిఓ రోజా, సెక్రెటరీ మల్లయ్య, ఆలయ ధర్మకర్త పుల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు ఆదర్శ వాకార్స్ క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఘన నివాళి



గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

**కల్వకుర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు స్వర్గీయ గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి 23 వర్థంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. వర్థంతి కార్యక్రమానికి మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గోపిరెడ్డి సుధాకర్‌రెడ్డి కల్వకుర్తి పట్టణానికి చేసిన సేవలను కొనియాడారు. మచ్చలేని ప్రజా నాయకుడిగా పేరొందారని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు పట్టణ నాయకులు ఉన్నారు.

## వరంగల్ సభను విజయవంతం చేద్దాం

■ మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్10 ప్రభాతవార్త:** పేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తరలింపు వరంగల్ సభకు ఆదర్శం కావాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభ ఈ నెల 27న వరంగల్‌లో జరగనుందన్నారు. బహిరంగంగా సభకు కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. నారాయణపేట నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తరలింపు వరంగల్ సభకు ఆదర్శం కావాలన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విరక్తి చెందారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్, నారాయణపేట నియోజకవర్గాలు రెండు కండ్ల లాంటివని కొడంగల్‌లో జరిగిన అభివృద్ధి నారాయణపేటలో ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. ఇక్కడ చేసిన గొంగడి అక్కడే తప్ప జరిగింది ఏమి లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. లేనియెడల ప్రజల పక్షాన ఉంటూ హామీలు అమలు అయ్యేవరకు పోరాటం చేస్తామన్నారు. హామీలను విస్మరిస్తే ప్రజలలే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఏ గ్రామం వెళ్ళిన ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమములో పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ

**కృష్ణ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** ఆలంపల్లి గ్రామంలో సన్నబియ్యాన్నితహసిల్దార్ వెంకటేష్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయ లక్ష్యం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాలమేరకు ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతుందని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్‌సర్పరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్పరాజ్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, రేషన్ డీలర్ శివరాజు, కాంగ్రెస్ నాయకులు మారెప్ప, గౌరప్ప, సౌరప్ప, సాకిరప్ప, బి సురేష్, తేజ ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం దామరగిద్ద మండలం ఉడుములగిద్ద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. నిరుపేదలు కడుపునిండా సన్నబియ్యంతో భోజనం చేయాలని లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది అన్నారు. కాంగ్రెస్ అధికారంతోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీనాయకులు వీరప్ప, హన్మిరెడ్డి, గజలప్ప, వెంకటప్ప, వెంకట్రెడ్డి, ఉషప్ప, చిన్న గోపాల్, మహిళా సంఘం లీడర్లు నిజాంబీ ఆశమ్మ, డీలర్‌కె.వర్షారెడ్డి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

**నవాబుపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:** మండల క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహారకిట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శ్రావణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా నవాబుపేట పిహెచ్‌సి డా.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు మందులతోపాటు బలవర్ధకమైన ఆహారము తీసుకోవడం వల్ల వారికి క్షయ వ్యాధి తొందరగా తగుముకం పట్టే అవకాశం ఉంటుంది. నిక్షయ్ పోషణ్ న్యూట్రిషన్ కిట్ అనే పేరుతో ఈ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహారాన్ని అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా విమల రణదేవి జయంతి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** విమల రణదేవి జయంతి వేడుకలను గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి బల్‌రాం, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలామణి మాట్లాడుతూ 13 సంవత్సరాల వయసులోనే జాతీయ ఉద్యమంపట్ల ఆకర్షితులైసేవాదళ్ వాలంటీర్‌గా పనిచేశారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ వ్యక్తి కామ్రేడ్ ఎస్ జి సర్దేశాయి కామ్రేడ్ విమలతను దగ్గరికి బంధువు అయినా ప్రభావం వల్ల విమలకమ్యూనిస్టు భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని కార్మికుల కనిస వేతనాలు అమలు చేయాలని మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.కృష్ణయ్య, సాయిలు, నారాయణమ్మ తదితరులు ఉన్నారు.

## హనుమాన్ శోభాయత్రకు.. గద్వాల ఎమ్మెల్యేకు ఆహ్వానం

**గద్వాల, ఏప్రిల్10 ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ అధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈ నెల 12వ తేదీన జరిగే "హనుమాన్ శోభాయాత్ర"కు గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డిని గద్వాల కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రం ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌మురళి, నాయకులు పూడూర్ చిన్నయ్య, పెద్దపల్లి అజయ్, కురుమన్న, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ప్రవీణ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు ఉన్నారు.

## నేడు గద్వాల ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ సెంటర్ ప్రారంభం

**గద్వాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సుమారు కోటి 5 లక్షల రూపాయల వ్యయంతో సిటీ స్కానింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపర్‌డెంట్ ఇందిర తెలిపారు. ఈ సెంటర్ ను నేడు గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సంతోష్ లు ప్రారంభిస్తారని ఆసుపత్రి సూపర్‌డెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.